నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 15 జూన్ 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

## ఎమ్మెల్యే కృషితో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు...



04

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్



వివరాలు 2లో

జగిత్యాల, జూన్ 14(నినాదం న్యూస్): పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కా రంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు.

- ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లాలో ఉన్న భూముల మార్కెట్ విలువ రిపోర్ట్ సమర్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతులపై ప్రత్యేక శ్రద్ధ

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్త



భీమదేవరపల్లి జూన్ 1(నినాదం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు, అందుకోసం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్త తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో పర్యవేక్షణ లోభాగంగా శుక్రవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూర్, కొప్పూర్, వంగర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరిగిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

# ప్రజా సమస్యల కోసం అహర్నిశల కృషి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



Marri Rajasekhar Reddy

అల్వాల్, జూన్ 14 (నినాదం న్యూస్) ప్రజా సమస్యల కోసం అహర్నిశల కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం అల్వాల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్‌ల కాలనీబస్తీల లలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అల్వాల్ సర్కిల్ మున్సిపల్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రాలు అందజేసి అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ డివిజన్లోని పలు కాలనీ బస్తీలలో ప్రజా సమస్యను తన దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యలను సంబంధిత మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్, జోనల్ కమిషనర్ ,డిప్యూటీ కమిషనర్, ఉన్నతాధికారులకు తెలియజేశానని. సమస్యలను పరిష్కరించాలని మరలమరల (రిమైండర్) లేఖలు రాస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

వివరాలు 2లో



### 6 నెలల్లోనే ప్రజావిశ్వాసం

# కోల్పోయిన కాంగ్రెస్

- 6 నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్
- సంజయ్‌కు పలువురు ప్రజాప్రతినిధుల అభినందనలు
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- తరుణ్ చుగ్ తో బండి సంజయ్ భేటీ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ వెల్లడి

వివరాలు 3లో

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**మల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్):** అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లు మల్లాపూర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి పెట్రోలింగ్‌కి వెళ్ళగా సాతరం గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లను, మొగిలిపేట్ గ్రామ శివారులో ఒక ట్రాక్టర్ పెట్టుకున్నట్లు తెలిపారు.

## ఆర్‌యుబి పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూన్ 14 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ లోని తుర్కపల్లి రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి నిర్మాణం త్వరలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం తుర్కపల్లి రైల్వే గేట్ వద్ద జరుగుతున్న ఆర్ యు బి పనులను రైల్వే రెవెన్యూ ప్రాజెక్టు అధికారులు స్థానిక కార్పొరేటర్లు, బిఆర్ ఎస్ నాయకులు కాలనీవాసులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.తుర్కపల్లి రైల్వే లెవెల్ క్రాస్ 249 వద్ద నిత్యం పలుమార్లు రైల్వే గేట్ పడడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తునడం రాకపోకలకు ప్రజలకు ఇబ్బంది కలగడం వంటి సమస్యలను అధిగమించేందుకు ఆర్ యు బి పనులను త్వరలో చేపట్టేందుకు స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలను పరిశీలించి ప్రజలకు అనుకూలమైన రాకపోకల మార్గం నుండి ఆర్‌యుబి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్కే హోమ్స్ వద్ద డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులుడి ఎం జగదీష్, ఏడీఏం రవి ప్రకాశ్,ప్రాజెక్టు అధికారులు వరుణ్, అల్వాల్ రెవిన్యూ అధికారులు ఎమ్మార్వో విజయ్ కుమార్ ఆర్ఐ విశ్వనాథం, టౌన్ ప్లానింగ్ అధికారీ శ్రావణ్ ,జీహెచ్‌ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,డోలి రమేష్, ఢిల్లీ పరమేశ్, శోభన్ , లడ్డు నరేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్,మహేష్ , ప్రశాంత్ రెడ్డి,అరుణ్, పద్మా కుమార్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, బస్తీ ,కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమణ దారులపై

## చర్యలు తీసుకోవాలని వినతి



**మునగాల,జూన్ 14 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో ఉన్న స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ముందు, అదేవిధంగా ప్రయాణికుల కోసం, బస్ స్టాప్ కోసం ఏర్పాటు చేసిన స్థలంలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు డబ్బాకోట్లను ఏర్పాటు చేసి యదేచ్చగా తమ తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలంటూ మునగాల మండల కేంద్రానికి చెందిన అక్కినేపల్లి రవి ఎమ్మార్వో ఆంజనేయులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ.... మునగాల మండల కేంద్రంలో వివిధ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులకు ఏర్పాటుచేసిన బస్టాండ్ ప్రాంతం మొత్తం కూడా ఆక్రమణకు గురైందని ఎవరికివారు ఆక్రమించుకొని డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కనీసం ప్రయాణికులు నిలబడటానికి కూడా స్థలం లేకుండా ఆక్రమించుకొని, ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి వివిధ పనులు నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళటానికి వచ్చే ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుందని, ఈ సమస్యను పరిసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ప్రయోజనం లేకపోయిందని దయచేసి ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ని రవి కోరారు. అధికారులు ప్రజల అసౌకర్యాన్ని గుర్తించి ఆక్రమణ దారుల్ని ఖాళీ చేపిస్తే.... గ్రామంలో ఉన్న దాతలు, యువకుల సాయంతో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మాణానికి పూనుకుంటామని అన్నారు.

# ప్రజా సమస్యల కోసం అహర్నిశల కృషి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూన్ 14 (నినాదం న్యూస్)** ప్రజా సమస్యల కోసం అహర్నిశల కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్‌ల కాలనీబస్తీల లలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అల్వాల్ సర్కిల్ మున్సిపల్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రాలు అందజేసి అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ డివిజన్లోని పలు కాలనీ బస్తీలలో ప్రజా సమస్యను తన దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యలను సంబంధిత మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్, జోనల్ కమిషనర్ ,డిప్యూటీ కమిషనర్, ఉన్నతాధికారులకు తెలియజేశానని. సమస్యలను పరిష్కరించాలని మరలమరల (రిమైండర్) లేఖలు రాస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్వాల్. వెంకటాపురం డివిజన్లోని కాలనీలలోబీటీ,సీసీరోడ్ ప్యాచ్‌వర్క్‌లు ఛాయా చేయాలని అన్నారు. పలు కాలనీలలో బాక్స్ డ్రైనేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, చెరువులలో గుర్రపు డెక్క తొలగించాలని కోరమన్నారు. పలు అభివృద్ధి పనుల గురించి చర్చించి నూతన అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేసి, టెండర్ అయిమధ్యలో ఆగిపోయిన పనులనుపునరుద్ధరించుటకై, టెండరై ప్రారంభించబోయే పనుల కోసం , జరుగుతున్న పనులను అధికారంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మున్సిపల్ సర్కిల్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ మల్లయ్య (మల్లారెడ్డి) ఈ.ఈ శ్రీ కాంతి, టౌన్ ప్లానింగ్ ఏసిపి సాంబయ్య, డి.ఈ. కార్తీక్, రంజిత్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు అరుణ్, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, జీ హెచ్ ఎం సి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేశ్, శోభన్ , లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, కరంచంద్, మేకల రాము యాదవ్, మల్లేష్ గౌడ్,మహేష్ , ప్రశాంత్ రెడ్డి,అరుణ్, ఎమ్మెల్యే పి ఏ స్వామి. నాయకులు, కార్యకర్తలు మహిళలు, బస్తీ ,కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని నిర్మాణాలు

### చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.. అన్ని తానై చక్రం తిప్పుతున్న సెక్షన్ ఆఫీసర్



**అల్వాల్,14 (నినాదం న్యూస్):** అల్వాల్ మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలు పాటించకుండా వాణిజ్య భవనాలను నిర్మిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. సెట్ బ్యాక్ లు లేకుండా బహుళ అంతస్తులతో, ప్రధాన రహదారుల పక్కన నిర్మాణాలు చేపడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీగా ముడుపులు తీసుకుంటూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. సెల్లార్లపై నిషేధమున్న విచ్చలవిడిగా సెల్లార్లు తీస్తున్న పట్టించుకునే నాధుడే లేడు అల్వాల్ మెయిన్ రోడ్ లో ప్రశంస హాస్పిటల్ పక్కన పట్టపగలు సెల్లారు తీస్తున్న అధికారులకు తమకు తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా



మచ్చ బొల్లారం డివిజన్ గోపాల్ నగర్ అనుమతి లేకుండా గోదాం చేపడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేపట్టారు. దీనిని కూడా అధికారులు పట్టించుకోవడంలేని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలు కాలనీ వాసులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతులపై ప్రత్యేక శ్రద్ధ

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్త





**భీమదేవరపల్లి జూన్ 1(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు, అందుకోసం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్త తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో పర్యవేక్షణ లోభాగంగా శుక్రవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూర్, కొప్పూర్, వంగర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరిగిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల రెండో విడత పనులకు మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్, కేజీబీవీ కళాశాల, వంగర బాలికల గురుకుల విద్యాలయం ఎంపికైనట్లు స్పష్టం చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతుల కోసం అదనపు నిధులు మంజూరు చేసి పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ముల్కనూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డిఈ సాం

# 6 నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్





- 6 నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్
- సంజయ్‌కు పలువురు ప్రజాప్రతినిధుల అభినందనలు
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- తరుణ్ చుగ్ తో బండి సంజయ్ భేటీ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ వెల్లడి

**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్ )** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ను కలిశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం బండి సంజయ్ తొలిసారిగా తరుణ్ చుగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన తరుణ్ చుగ్ ఆయనతో అరగంటకుపైగా ముచ్చటించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ఆ శాఖకు మంచి పేరు తీసుకురావడంతోపాటు ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేస్తారనే ఆశాభావాన్ని తరుణ్ చుగ్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై అరగంటకుపైగా చర్చించారు. తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాలను గెలిచిన బీజేపీ 35 శాతానికిపైగా ఓట్లు సాధించడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన తరుణ్ చుగ్ నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలవల్లే ఇది సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు నెలల్లోనే విశ్వసనీయతను కోల్పోయిందని, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నిరాశను ఎన్నికల ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తోందన్నారు. ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి అద్దం పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, కాంగ్రెస్ పార్టీకి బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే విషయం కూడా పార్లమెంట్ ఫలితాలతో రుజువైందన్నారు. మరోవైపు బండి సంజయ్ కు పలువురు నేతల నుండి అభినం దనల పరంపర కొనసాగుతూనే ఉంది. ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు కరీంనగర్ తోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుం డి పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికా రులు సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలి పారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సైతం సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు సైతం సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలి పారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహే శ్వర్ రెడ్డి, మాజీ ఎంపీలు సీతారాం నాయక్, బీవీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు టి.ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, వీరేందర్ గౌడ్, జె.సంగప్పతో పాటు వివిధ మోర్చాలకు చెందిన నాయకులు సంజయ్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్
- ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లాలో ఉన్న భూముల మార్కెట్ విలువ రిపోర్ట్ సమర్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్



**జగిత్యాల, జూన్ 14(నినాదం న్యూస్):** పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తు లలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తుల లో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి, ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. జగిత్యాల జిల్లాపై సమీక్షిస్తూ, జిల్లాలో వివిధ మాడ్యూల్స్ లలో పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా వాణి కి సంబంధించిన 14 అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయని, వాటి పై సత్వర చర్యలు తీసుకోవా లని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, జిల్లాలోని తహశీల్దార్లు, ఆర్డీఓల లాగిన్‌లో ఉన్న అర్జీలను పరిశీలించి వారంలోగా పరిశీలించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి ప్రజావాణి లో 14 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, దరఖాస్తులను పరిశీలించి, ఆయా దరఖాస్తు దారునితో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పూర్తి సమాచారంతో పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ లు పి.మధుసూదన్, ఎన్. ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.హన్మంతు రావు, జిల్లాలోని తహశీల్దార్లు పాల్గొన్నారు

## కడుపునొప్పి భరించలేక ..



**భీమదేవరపల్లి జూన్ 14 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలు బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సట్ల రామక్క (77) అనే వృద్ధురాలు గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంది. ఈ మేరకు గురువారం రాత్రి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఇంటికి దగ్గరలో ఉన్న వ్యవసాయ భావి లోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కూతురు నల్లగోని రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## నూతన ఎంపీకి శుభాకాంక్షలు.



**ధర్మారం జూన్ 14 (నినాదం న్యూస్):** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి స్థానం నుంచి ఘన విజయం సాధించిన గడ్డం వంశీకృష్ణకు హైదరాబాద్‌లో తన నివాసంలో ధర్మారం కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్య నారాయణ మరియు ఎండి ఆఫీస్, మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఆశు , దేవి కిషోర్ ఎర్రం సంజీవ్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు లావతి,సత్యనారాయణ



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 23వ డివిజన్ కొత్తవాడలో గల ప్రభుత్వ గిర్మాజీపేట ప్రైమరీ స్కూల్ నందు నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ యెలుగం లీలావతి సత్యనారాయణ.ఈ సందర్భంగా యెలుగం లీలావతి సత్యనారాయణ  మాట్లాడుతూ ఎంతో ఉన్నత చదువులు చదువుకొని అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి వారి ఉన్నత భవిష్యత్తుకు దోహదపడాలని కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన అన్ని సౌకర్యాలు సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని  ప్రభుత్వం నుండి పాఠశాలలకు విద్యార్థులకు ఏ ఏ పథకాలు వస్తున్నాయో తెలియజేశారు.
అదేవిధంగా గిర్మాజిపేట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కావలిసిన వాటిని మంత్రి కొండా సురేఖ దృష్టికి కూడా తీసుకొని వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల  ప్రిన్సిపల్ శ్యామల్ రావు, బుచ్చిరెడ్డి, టీచర్స్, డి సి సి బ్యాంక్ డైరెక్టర్ యెలుగం రవిరాజు, ఎన్ ఎస్ యు ఐ వరంగల్ అర్బన్ జిల్లా మాజీ కార్యదర్శి భాషకర్ల హరికృష్ణ పటేల్, రావుల రాజీవ్, ఎస్డి రెహానా, అంకూస్, బడుగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు



**రామగిరి జూన్ 14 నినాదం న్యూస్:** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో గల ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి కొలుపు ఉత్స వాలు శనివారం నుండి నిర్వహిం చడం జరుగుతుందని ముదిరాజుల కుల పెద్దలు నిర్వాహకులు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా గుడిని పూర్తిస్థాయిలో ముస్తాబు చేశారు. శనివారం పాలపోరకవేయడం 16 తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు పోచమ్మ బోనాలు అలాగే 17వ తేదీ 18వ తేదీ జోగు తిరగడం 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పెద్దమ్మ బోనాలు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. 20వ తేదీన ఉదయం 8 గంటలకు బలి కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కొలుపు ఉత్సవాలకు భారీ ఎత్తున ఏర్పాట్లను చేశారు.

## ఎంఆర్‌పిఎస్‌లో నూతన కమిటీల ఏర్పాటు

**ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, రేగుంట కేశవరావు**



**కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎమ్మార్పీఎస్ కమిటీల నియామకంలో సీనియర్ నాయకులు భాగస్వాములు కావాలని ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ రేగుంట కేశవరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30 వరకు సంస్థ గత బలోపేతం కోసం చేపట్టనున్న గ్రామ, వార్డు, మండల, డివిజన్, మున్సిపాలిటీ ,కార్పొరేషన్ పరిధిలో వివిధ విభాగాలలో నూతన కమిటీ లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 15 మంది నుండి 30 మంది వరకు జిల్లా స్థాయి కమిటీలో సభ్యుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని సూచించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండ లాల కమిటీల నియామకం అనంతరం జిల్లాల కమిటీలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కమిటీలలో ప్రస్తుతం సభ్యుల ప్రాతినిధ్యం తక్కువగా ఉండడంతో వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జులై 6న ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జులై 7న వరంగల్ లో జరిగే సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో తరలి వెళ్లేందుకు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జాతీయ నాయకుడు నందకుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రేగుంట మహేష్ తదితరులు ఉన్నారు.

## కొత్తకొండ వీరన్న భూములపై
# ముందుకు సాగని సర్వే

**ప్రసాదంలా పంచుకుంటున్న కబ్జాదారులు**

**బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్**



**భీమదేవరపల్లి జూన్ 14 (నినాదం న్యూస్) :** కొత్తకొండ వీరన్న భూముల సర్వేఅటకెక్కిందని, సర్వేపై దేవాదాయశాఖ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వీరభద్ర స్వామి ఆలయ భూములు కాపాడడంలో దేవదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఆలయానికి సంబంధించిన భూములను కాపాడడంలో శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. దేవుని భూములు కబ్జాకు గురవుతున్నట్లు తెలిసిన దేవదాయ శాఖ అధికారులు మాత్రం సర్వే చేపట్టడం లేదని అన్నారు. సర్వేపై జరుగుతున్న జాప్యం చూస్తుంటే ఆలయానికి చెందిన కొంతమంది వ్యక్తుల ప్రమేయంతోనే ఈ కబ్జాలు జరుగుతున్నాయని అన్నారు. త్వరలో దేవుని భూముల రక్షణ కోసం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## జాతీయ ప్రతిభా ఉపకారవేతనాలకు
# 19 మంది 'ఆదర్శ' విద్యార్థులు ఎంపిక



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు జాతీయ ప్రతిభ ఉపకారవేతనాలకు– (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. గతేడాది డిసెంబర్ 10వ తేదీన 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎంపిక పరీక్షలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా యు.కృష్ణవేణి, పల్లెర్ల వైష్ణవి, గుజ్జ శ్రీశాంత్, అలీజా షైజీన్, సాంగ్డే మీనాక్షి, యం.రిషిత, బి.మధుప్రియ, కే.సాహిత్య, ఎన్.హరిచందన, మామిడి ప్రవంతి, ఐ.అక్షర, ఎం.విష్ణు వర్ధన్, పి.రాకేష్, శ్రీరామోజు హర్షిత, కొట్ల శిరీష, మారిశెట్టి రవిచంద్ర, మహమ్మద్ తౌఫీక్, రేణి పల్లవి, కైఫ్ అలీలు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం నుండి 9వ తరగతి నుండి నుండి ఇంటర్ వరకు సంవత్సరానికి 12000/– చొప్పున మొత్తం 48000/– ఉపకార వేతనం వస్తుందని పేర్కొన్నారు. మార్కుల పరంగా జిల్లాలో మొదటి 14 స్థానాలు మోడల్ స్కూల్ విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.గత5 సంవత్సరాలలో పాఠశాల నుండి 61మంది విద్యార్థులు ఈ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.ఈ ఫలితాలు గురువారం సాయంత్రం విడుదల కాగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు , తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యా యులు మహేష్ , రాకేష్, ప్రవీణ్, రమేష్, సైఫుల్లా, సంపత్, వరలక్ష్మి, స్వరూప, శోభ, సుజాత, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ క్వారీ వద్ద అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**ఆందోళనకు దిగిన గ్రామస్తులు**





**మల్యాల ,జూన్ 14 (నినాదం న్యూస్)** మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామ సమీపంలోని గ్రానైట్ వారి వద్ద అదే గ్రామానికి చెందిన నిలబోయిన పర్షయ్య అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం గ్రానైట్ క్వారీ వద్ద నిలబడిన పర్షయ్య రక్తపు మడుగులో మృతి చెంది కనిపించగా స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అయితే సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు గ్రానైట్ క్వారీ యాజమాన్యంపై ఆందోళనకు దిగారు.

**ఆరు లక్షలకు ఒప్పందం**

ఇదిలా ఉండగా బల్వంతపూర్ గ్రామస్తులైన పర్షయ్య గ్రానైట్ క్వారీ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఆ విషయమై గ్రామస్తులతో పాటు కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. దీంతో గ్రామానికి చెందిన కొంతమంది పెద్ద మనుషులు గ్రానైట్ క్వారీ యాజమాన్యం వద్ద పంచాయతీ పెట్టినట్లు సమాచారం. అయితే మృతుని కుటుంబ సభ్యులు 10 లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. అయితే గ్రానైట్ క్వారీ యాజమాన్యం మాత్రం ఆరు లక్షల రూపాయలు మృతుని కుటుంబానికి ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు సమాచారం.

**తనకు తాను పడి చనిపోతే పంచాయితీ ఎందుకు**

ఇదిలా ఉండగా మృతుడు పర్షయ్య మతిస్థిమితం లో లేకుండా గ్రానైట్ క్వారీ వద్దకు వెళ్లి తనకు తాను పడి గాయాలపాలై మృతి చెందితే పంచాయతీ ఎందుకు నిర్వహించినట్లు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. నిజంగానే మృతుడు తనకు తాను పడి మరణించినట్లయితే గ్రానైట్ క్వారీ యజమాన్యం ఎందుకు కుటుంబ సభ్యులకు డబ్బులు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ**

ఇదిలా ఉండగా మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన నిల బడిన పర్షయ్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన స్థలానికి మల్యాల సిఐ నీలం రవి, ఎస్ఐ అబ్దుల్ రహీం చేరుకొని జరిగిన సంఘట నపై విచారణ జరిపారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపించినట్లు వారు తెలిపారు.

# ఎమ్మెల్యే కృషితో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు...

**కేసముద్రం జూన్ 14 నినాదం న్యూస్):** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కృషితో కేసముద్రం మండల కేంద్రంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయ్యింది. గత నాలుగు నెలల క్రితం కేసముద్రం మండల నాయకులు నూతన సబ్ స్టేషన్ ను మంజూరు చేయించాలని కోరగా ఎమ్మెల్యే మురళి నాయక్ స్పందించారు.కేసముద్రం మండలంలో 33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు కోసం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ప్రతిపాదనను సమర్పించారు. ఈ నూతన సబ్ స్టేషన్ వ్యవసాయ రంగానికి,స్థానిక రైతులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.కేసముద్రం మండలం దన్నసరి గ్రామంలో భూగర్భ రైల్వే క్రాసింగ్ కేబుల్ ద్వారా ఏర్పాటు చేసిన11 కెవీ ఫీడర్ గత కొన్నేళ్లుగా లో వోల్టేజ్ సరఫరాలో హెచ్చుతగ్గులతో అంతరాయం కలిగిస్తుందని పేర్కొన్నారు.ఈ సమస్యల కారణంగా ప్రజలు విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కేసముద్రంలో కొత్త 33/11 కెవీ మంజూరు చేయాలని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం కేసముద్రంలో కొత్త సబ్ స్టేషన్



మంజూరు చేయించారు.ఈ క్రమంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే మురళి నాయక్ విద్యుత్,రెవెన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న,కదిర సురేందర్,వేముల శ్రీనివాసరెడ్డి,తరాల వీరేష్ యాదవ్,బనిశెట్టి వెంకన్న,రెవెన్యూ,విద్యుత్ అధికారులు పాల్గొన్నారు....